# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 40 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 06 - ఫిబ్రవరి- 2025


## హరీశ్ రావును 12వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దంటూ ఉత్తర్వులు పొడిగింపు



- తదుపరి విచారణను 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు
- ఫోన్ ట్యాపింగ్ కేసును క్వాష్ చేయాలంటూ హరీశ్ రావు పిటిషన్

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ నెల 12వ తేదీ వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని హైకోర్టు పేర్కొంది. హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని మిగతా..2లో

## కులగణనపై ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్న..

లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్

రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో

మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం




హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు (రాహుల్ గాంధీ) చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు.

### బీఆర్ఎస్ సర్వే ఇలా..

పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని మిగతా..2లో

## ఈ నెల 10న కొడంగల్‌లో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్ష..

కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో రైతు నిరసన దీక్ష

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దీక్ష

రాహుల్ గాంధీ ఇచ్చన బీసీ డిక్లరేషన్ బూటకమని ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శ



కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఈ నెల 10వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష జరగనుంది. ఈ రైతు నిరసన దీక్షలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పాల్గొననున్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఈ దీక్షను నిర్వహించనుంది.

రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకం: కేటీఆర్


బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలను ప్రచారం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన బీసీ డిక్లరేషన్ వందశాతం అబద్ధమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, గ్యారెంటీలు, డిక్లరేషన్లన్నీ బూటకమని ఎద్దేవా చేశారు. ఆయన తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మంచిదని అన్నారు. నిన్నటి అసెంబ్లీ సమావేశం ద్వారా తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు అర్థమయ్యాయని కేటీఆర్ అన్నారు. ఏడాదికి పైగా పాలన చేస్తున్న ప్రభుత్వానికి ఏ అంశం పైనా స్పష్టత లేదని, బీసీ డిక్లరేషన్ మిగతా..2లో

## ట్రంప్ ఎఫెక్ట్.. అమెరికా నుంచి వెనక్కి.. ఇండియా చేరుకున్న వలసదారుల విమానం..



న్యూఢిల్లీ: అగ్రరాజ్యం అమెరికాలో అక్రమ వలసలపై ట్రంప్ సర్కార్ కఠిన చర్యల్లో భాగంగా భారత్‌కు చెందిన 104 మందిని స్వదేశానికి పంపింది. భారతీయులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన యూస్ మిలటరీ సీ-17 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. వీరంతా, పంజాబ్, చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందిన వారిగా తెలుస్తోంది.

## తెలంగాణ టెట్ ఫలితాలు రిలీజ్




ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు


ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగిత

ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరు

వీరిలో 42,384 (31.21 శాతం) మంది అర్హత సాధించినట్లు అధికారుల వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ కార్యదర్శి

## పొలానికి వెళ్లిన రైతుకు కనిపించిన చిరుత..



కడప: తెలుగు రాష్ట్రాల్లో చిరుత పులులు పెద్దపులుల సంచారం పెరిగిపోయింది. అడవులు తగ్గిపోవడం, ఆహారం లభ్యత తగ్గడంతో ఈ వన్యమృగాలు జనావాసాల్లోకి వస్తున్నాయి. మరోవైపు చిరుతల సంతతి కూడా బాగా పెరిగినట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆహారం కోసం గ్రామాల్లోకి వస్తున్న అడవి మృగాలు ఆవులు, గేదెలు వంటి పశువులపై దాడి చేసి చంపేస్తున్నాయి. మనుషులపైనా దాడి చేసి గాయపరిచిన, చంపేసిన సందర్భాలు సైతం అనేకం కనిపిస్తున్నాయి.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం..

- ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ
- ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫీవర్ తో బాధపడుతున్న పవన్



- స్పాండిలైటిస్ కూడా బాధపెడుతోందని తెలిపిన డిప్యూటీ సీఎం కార్యాలయం
- రేపటి కేబినెట్ మీటింగ్ కు హాజరుకాకపోయే అవకాశం
- అస్వస్థత నేపథ్యంలో రేపు జరిగే కేబినెట్ భేటీకి హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని

## అందరి దృష్టి మూడేమూడు నియోజకవర్గాలపై ఉంది.




- అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఈజీగా గెలుస్తారని కొందరు రాజకీయ పండితులు అంచనా
- ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు.

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. కాసేపట్లో పోలింగ్ ముగుస్తుంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు రానున్నాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఏపార్టీకి మెజార్టీ వస్తుందనే సంగతి పక్కనపెడితే.. అందరి దృష్టి మూడేమూడు నియోజకవర్గాలపై ఉంది. ఈ మూడు నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఈ మూడు నియోజవర్గాల్లో అధికార ఆప్‌కు చెందిన ముగ్గురు కీలక నేతలు పోటీచేయడంతో

## రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో.. నారా లోకేష్ కీలక భేటీ..



- కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని,
- ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని

అమరావతి : ఏపీ ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ .. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మిగతా..2లో

## ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయి.. ఢిల్లీ పీఠం ఎవరిదంటే




ఢిల్లీ శాసనసభ ఎన్నికల పోలింగ్ పూర్తైంది. మొత్తం 70 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగ్గా.. 699 మంది అభ్యర్థులు పోటీచేశారు.

ఈనెల 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. ఈలోపు ఢిల్లీ పీఠాన్ని దక్కించుకునేదెవరనేదానిపై వివిధ సర్వే సంస్థలు తమ అంచనాలను ప్రకటించాయి.

## మళ్లీ అధికారంలోకి వస్తాం.. 30 ఏళ్లు ఏలుతాం.. జగన్ జోస్యం

- ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం
- ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం
- అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం
- ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని
- వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా




అమరావతి, ఫిబ్రవరి 05: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మిగతా..2లో

## ట్రంప్ ఎఫెక్ట్.. అమెరికా నుంచి వెనక్కి.. ఇండియా చేరుకున్న వలసదారుల విమానం..

మొదటి పేజి తరువాయి

డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులతో ప్రత్యేక విమానం భారత్‌కు రావడం ఇదే మొదటిసారి.

### ఇకపై ఛాట్ జీపీటీ, డీప్ సీక్ వాడకాన్ని ఆపాలి.. కేంద్ర ప్రభుత్వం..

కాగా, విమానాశ్రయానికి చేరుకున్న వారిని నిర్బంధంలోకి తీసుకోవాలని ఎలాంటి ఆదేశాలు లేవని, డాక్యుమెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్ నుంచి వారిని బయటకు పంపుతారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో భారతీయ వలసదారులతో మరిన్ని విమానాలు అమెరికా నుచి రావచ్చని చెబుతున్నారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్దిష్ట వివరాలు చెప్పేందుకు అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి నిరాకరించారు. దేశ సరిహద్దులను పటిష్టం చేయడం, ఇమిగ్రేషన్ చట్టాలను కట్టుదిట్టం చేయడం, అక్రమ వలసదారులను వెనక్కి పంపించడంపై అమెరికా గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అక్రమ వలసదారులను గుర్తించి సైనిక విమానాల్లో వెనక్కి పంపుతోంది. ఇప్పటికే గటేమాలా, పెరు, హెూండూరస్ తదితర దేశాలకు పలువురుని తరలించింది. భారత్ సైతం అక్రమ వసలకు తాము కూడా వ్యతిరేకమని చెబుతోంది. వీసా గడువు ముగిసినా సరైన డాక్యుమెంట్లు లేకుండా చట్టవిరుద్ధంగా భారతీయులు ఎక్కడున్నా వెనక్కి తీసుకువచ్చేందుకు వెసులుబాటు కల్పిస్తామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఇటీవల తెలిపారు. అయితే, అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉంటున్న భారతీయుల సంఖ్యపై ఇప్పుడే చెప్పడం సరికాదన్నారు.

## పొలానికి వెళ్లిన రైతుకు కనిపించిన చిరుత..

మొదటి పేజి తరువాయి

అడవి మృగాల సంచారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల ప్రజలను వణికిపోతున్నారు. తాజాగా కడప జిల్లాలోనూ చిరుతల సంచారం కలకలం సృష్టిస్తోంది. సింహాద్రిపురం మండలం బలపనూరు బి.కొత్తపల్లి వద్ద చిరుత మృతిచెందడం ఆందోళన కలిగిస్తోంది. గ్రామ శివారు ప్రాంతంలో కొన్ని రోజులుగా ఆడ, మగ చిరుతలు పిల్లలతో సహా సంచరిస్తున్నాయి. అయితే ఐదు రోజుల క్రితం భరత్ అనే రైతు పొలం వద్దకు అవి వచ్చాయి. ప్రమాదవశాత్తూ విద్యుత్ తీగలు తగిలి మగ చిరుత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఈ ప్రమాదం నుంచి ఆడ చిరుత, పిల్లలు తప్పించుకున్నాయి. అనంతరం గంటల తరబడి అక్కడే అరుస్తూ ఉండిపోయాయి. ఆ తర్వాత అక్కడ్నుంచి వెళ్లిపోయాయి. అయితే పొలం వద్దకు వెళ్లి రైతు.. చిరుతను చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. మ్నోదట దాని వద్దకు వెళ్లేందుకు సాహసించలేకపోయాడు రైతు భరత్. చాలాసేపైనా అది కదలకపోవడంతో మెల్లిగా దాని వద్దకు వెళ్లి చూశాడు. చిరుత చనిపోవడాన్ని గుర్తించి భయంతో లింగాల మండలం రామాపురం గుట్టల్లో దాన్ని పూడ్చి పెట్టాడు. అయితే ఐదు రోజుల తర్వాత విషయం కాస్త అటవీ శాఖ అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో వారు హుటాహుటిన రైతు వద్దకు వెళ్లారు. అనంతరం అతన్ని తీసుకుని చిరుతను పూడ్చిపెట్టిన ప్రాంతం వద్దకు వెళ్లారు. చిరుత కళేబరాన్ని వెలికి తీశారు. ఆడ చిరుత, పిల్లలు తప్పించుకుని తిరుగుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## తెలంగాణ టెట్ ఫలితాలు రిలీజ్

మొదటి పేజి తరువాయి

యోగిత ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరిగాయి. ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరయ్యారు. వీరిలో 42,384 (31.21 శాతం) మంది అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, తెలంగాణ టెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. 1 నుంచి 5 తరగతులకు ఉపాధ్యాయులుగా ఉండాలనుకునే అభ్యర్థులు పేపర్-1ని... 6 నుంచి 8 తరగతులకు ఉపాధ్యాయులుగా ఉండాలనుకునే వారు పేపర్-2ను ఎంపిక చేసుకుంటారు. ఇక టీచర్ ఉద్యోగాల భర్తీ సయమంలో టెట్‌లో సాధించిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారనే విషయం తెలిసిందే. ఇకపై ప్రతి సంవత్సరం టెట్‌ను నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రకటించింది.

## ఫీవర్ తో బాధపడుతున్న పవన్

మొదటి పేజి తరువాయి

డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ప్రకటించారు. వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ కూడా ఆయనను బాధపెడుతోందని వెల్లడించారు. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. అస్వస్థత నేపథ్యంలో రేపు జరిగే కేబినెట్ భేటీకి హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది. మరోవైపు పవన్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చివరి షెడ్యూల్ ఈరోజు ప్రారంభమయినట్టు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల నేపథ్యంలో షూటింగ్ లో ఆయన పాల్గొనలేకపోవచ్చు.

## హరీశ్ రావును 12వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దంటూ ఉత్తర్వులు పొడిగింపు

మొదటి పేజి తరువాయి

గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈరోజు మరోసారి పొడిగించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయాలంటూ హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

## ఈ నెల 10న కొడంగల్‌లో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్ష..

మొదటి పేజి తరువాయి

పేరుతో అబద్ధాలు చెప్పిందని తేలిపోయిందని ఆయన అన్నారు. అసెంబ్లీలో సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి ఏమాత్రం స్పష్టత లేదని విమర్శించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని నిన్నటితో తేలిపోయిందని ఆయన అన్నారు. రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నిస్సిగ్గుగా యూ టర్న్ తీసుకుందని విమర్శించారు. కేంద్రంపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలన్నీ బూటకమేనని తేలిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయి.. ఢిల్లీ పీఠం ఎవరిదంటే

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటినుంచి ఆప్, బీజేపీ అధికారం కోసం చేయని ప్రయత్నాలు లేవు. ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి రెండు పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేశాయి. ఒకరిపై మరొకరు తీవ్ర స్థాయిలో రాజకీయ విమర్శలు చేసుకున్నారు. ఈక్రమంలో ఢిల్లీ ఓటర్లు ఎవరిని ఆశీర్వదించారనేది ఆసక్తిగా మారింది. ఆప్‌ను దెబ్బకొట్టేందుకు బీజేపీ రోజుకో ప్రచారఅస్త్రాన్ని బయటకు తీసుకురాగా.. వాటిని ధీటుగా తిప్పికొట్టడంతో పాటు బీజేపీపై తీవ్రస్థాయిలో ఆప్ విమర్శలు కురిపించింది. కాంగ్రెస్ సైతం పోటీలో ఉన్నప్పటికీ ప్రధానపోటీ ఆప్, బీజేపీ మధ్యనే ఉంటుందనే ప్రచారం సాగిననేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ ఢిల్లీ ఫలితాలపై మరింత ఆసక్తి రేపుతున్నాయి.

### ఆప్‌కు అనుకూలంగా..

సర్వే సంస్థల్లో కొన్ని ఆప్ మెజార్టీ మార్క్ దాటుతుందని అంచనా వేయగా.. మరికొన్ని సంస్థలు బీజేపీ అధికారాన్ని చేపట్టే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసింది. కాంగ్రెస్ ఒకటి నుంచి మూడు స్థానాల్లో మాత్రమే గెలిచే అవకాశం ఉన్నట్లు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 30 నుంచి 37 స్థానాలు ఆప్ గెలుచుకునే అవకాశం ఉందని కొన్ని సర్వే సంస్థలు చెప్పగా.. బీజేపీ 35 నుంచి 40 స్థానాల వరకు గెలుచుకోవచ్చని అంచనా వేశాయి. మరికొన్ని ప్రముఖ సర్వే సంస్థల అంచనాలు ఇంకా రావల్సి ఉంది. అసలు ఫలితం తెలియాలంటే మాత్రం ఫిబ్రవరి 8 వరకు వేచి చూడాల్సిందే.

## విశాంత్రిలో పవన్ కళ్యాణ్.. అసలు విషయం ఇదే..

అమరావతి : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. పవన్ కళ్యాణ్ బాధపడుతున్న స్పాండిలైటిస్ వ్యాధి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

స్పాండిలైటిస్ అంటే ఏమిటి?



జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది.

# ఆ మూడు నియోజకవర్గాలే కీలకం..

మొదటి పేజి తరువాయి




ఈ నియోజకవర్గాలపై ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఫలితం ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఈజీగా గెలుస్తారని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తుండగా ఈ రెండు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పేవాళ్లు లేకపోలేదు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల ఓటర్లు ఎలాంటి తీర్పునిచ్చారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

### న్యూఢిల్లీ..

ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో వరుసగా ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్న కేజ్రీవాల్ నాల్గవసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2020లో 21వేల687 ఓట్ల మెజార్టీతో గెలిచిన కేజ్రీవాల్ ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఢిల్లీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి పర్వేష్ సింగ్ వర్మ పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి పోటీలో ఉండటంతో ఓట్లు చీలి బీజేపీ అభ్యర్థి గెలుస్తారనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు కొందరు వ్యక్తం చేస్తున్నారు. విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ అరవింద్ కేజ్రీవాల్‌ను మరోవైపు ఓటమి భయం వెంటాడుతుందనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ ఓడిపోతే మాత్రం రాజకీయంగా ఆయనకు గట్టి ఎదురుదెబ్బగా భావించాల్సి ఉంటుంది.

ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. ఆమె ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ బలమైన అభ్యర్థిని నిలబెట్టడంతో ఆమెకు కొంత ఇబ్బంది ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అల్కలంబ కాంగ్రెస్ నుంచి, రమేష్ బిదురి బీజేపీ నుంచి పోటీచేస్తున్నారు. రమేష్ బిదురి బీజేపీ నుంచి గతంలో ఎంపీగా పనిచేశారు. ముగ్గురు బలమైన అభ్యర్థులు కావడంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది.

### జంగ్‌పుర

ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ కీలక నేత మనీష్ సిసోడియా ఈసారి తన నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ప్రతాప్‌గంజ్ నుంచి గత ఎన్నికల్లో పోటీచేసిన సిసోడియా ఈసారి జంగ్‌పుర నుంచి బరిలో దిగారు. 2015, 2020 ఎన్నికల్లో ఆప్ నేత ప్రవీణ్ కుమార్ ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ప్రస్తుతం సిసోడియా పోటీచేయగా.. ఆయనపై తర్విందర్ సింగ్‌ను బీజేపీ పోటీకి పెట్టగా.. కాంగ్రెస్ పర్హద్ సూరీని పోటీకి దింపింది.

# మళ్లీ అధికారంలోకి వస్తాం.. 30 ఏళ్లు ఏలుతాం.. జగన్ జోస్యం

మొదటి పేజి తరువాయి




విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు. అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. 2024, మే, జూన్ మాసాల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతోపాటు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. ఈ ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హెూదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హెూదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. సంఖ్య బలం లేకుండా ఆ హెూదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హెూదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. తనకు ప్రతిపక్ష నాయకుడి హెూదా కేటాయించాలంటూ వైఎస్ జగన్.. ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్.. అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అదీకూడా ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన ఆయన.. సీఎం కాగానే మాటతప్పి మడం తిప్పేశారు. సీఎంగా వైఎస్ జగన్.. కేవలం సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. రాష్ట్రాభివృద్ధిని వదిలేశారు. దీంతో రహదారుల పూర్తి అధ్వాన స్థితిలోకి చేరాయి. రాష్ట్రానికి పరిశ్రమలు సైతం రాలేదు. ఇక ఏపీలో ఉన్న పరిశ్రమలు సైతం పక్క రాష్ట్రానికి వెళ్లిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2024లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమిలోని పార్టీలకు పట్టం కట్టిన సంగతి తెలిసిందే.

### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో..

# నారా లోకేష్ కీలక భేటీ..

మొదటి పేజి తరువాయి



ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు.

### ప్రణాళికా బద్ధంగా కృషి..

ఈ భేటీకి టీడీపీ నేతలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళు తుదన్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు.

### కేంద్ర మంత్రి హామీ..

కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు.

# కులగణనపై ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్న..

మొదటి పేజి తరువాయి




రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు.

### చూస్తూ ఊరుకోరు..

అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

### చేతులు దులుపుకుంటారా?

తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్తావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు.

ఎలా తగ్గింది?

పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పులకుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు.

### క్షమాపణ చెప్పాల్సిందే..

ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 31116ఆర్థిక సాయం



పులివెందుల : పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు దాసరి వెంకట శశికాంత్ రెడ్డి ఉదవగండ్ల తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా దాసరి వెంకట శశికాంత్ రెడ్డి ఉదవగండ్ల కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ ఆలు గంగాధర్ రెడ్డి పులివెందుల వైస్ ఎంపీపీ కోరా విశ్వనాథ్ రెడ్డి అంకిరెడ్డి సురేష్ రెడ్డి ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

## పార్టీపదవులు పొందిన వారికి సన్మాన కార్యక్రమం



పులివెందుల : పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో వైకాపా పార్టీలో పదవులు పొందిన వారికి మంగళవారం ఇరువు రాష్ట్రాల నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీడైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు హాజరై పదవులు పొందిన జిల్లా ఉపాధ్యక్షుడు డి శశికాంత్ రెడ్డి, కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డిలను దుశ్శాల్వాలతో, పూల హారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పదవులు పొందినవారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఈ పదవులు కట్ట పెట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన తోడుగా ఉంటామన్నారు. రాబోయే రోజులు మళ్లీ మనమేనని, కూటమి ప్రభుత్వం అబద్దపు హామీలతో గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మళ్లీ కావాలని కోరుకుంటున్నారన్నారు. ఎంత కష్టకాలంలోనైనా పార్టీకి అండగా ఉంటామన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులను రసూల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్లపల్లి కిషోర్, కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, చంద్రమౌళి, నాగరాజు, కనక, చలపతి తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ... మనందరి భాధ్యత.


## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య




తొండూరు : తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈ రోజు ఆశా డే మీటింగ్ సందర్భంగా డాక్టర్: ముంతాజ్ మాట్లాడుతూ రక్తహీనత ప్రాముఖ్యం గురించి తెలిపి గర్భవతులలో, బాలింతలు, చిన్నపిల్లలు మరియు కిషోర బాలికలలో వచ్చు రక్తహీనత ను గురించి వివరించి, ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించినారు. సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ప్రతి శుక్రవారం డ్రైడే ని పాటించాలని సిద్ధయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి: సుబ్రమణ్యం మాట్లాడుతూ పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమములో పి. హెచ్. ఎన్. సుభద్రమ్మ అరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల కనువిందుగా రథసప్తమి వేడుకలు

## సూర్యప్రభ వాహనంపై వెంకటరమణుడు





పులివెందుల : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించగా సూర్యప్రభ వాహనంపై వెంకటరమణుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో ఉదయాస్తమాన వెంకటరమణునికి ఆలయ పేద పండితులచే పంచామృతాభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం వెంకటరమనుడు కన్నుల కనువిందుగా ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వెంకటరమణుడు సూర్యప్రభ వాహనంపై పురవీధుల గుండా గోవింద నామస్మరణతో భక్తులకు దర్శనం కల్పించగా ప్రతి ఇంటి నుండి భక్తులు స్వామివారికి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ సిబ్బంది, ఉభయ దారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వేంపల్లి వైఎస్సార్సీపీ మండల సెక్రెటరీగా కమతం రాజా

వేంపల్లి : వేంపల్లి వైఎస్సార్సీపీ మండల సెక్రెటరీగా నియమితులైన కమతం రాజా మాట్లాడుతూ నాకు మండల సెక్రెటరీ ఎన్నుకున్నందుకు సంతోషంగా ఉంది ఈ పదవి ఇచ్చినందుకు పార్టీకి రుణపడి ఉంటాను ఈ పదవికి సహరించిన వైఎస్ఆర్సిపి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అదేవిధంగా వేంపల్లి లో వైఎస్ఆర్సిపి బలోపేతం చేయడానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం అబద్ధాలు సూపర్ సిక్స్ లు అట్టర్ ఫ్లాప్

# నారా లోకేష్ తో బిజెపి రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను మర్యాదపూర్వక కలయిక

## విద్యాధరి విద్యాసంస్థల అధినేత డి. భానుప్రకాశ్



పులివెందుల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.టి. మరియు విద్యాశాఖామాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేశ్ తో అమరావతి లోని ఆయన నివాసంలో రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రయివేట్ విద్యాసంస్థల వివిధ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో బి.జె.పి. రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్, విద్యాధరి విద్యాసంస్థల అధినేత డి. భానుప్రకాశ్ పాల్గొనడం జరిగింది. భానుప్రకాశ్ నారాలోకేశ్ తో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత విద్యా వ్యవస్థతీరు, అమలవుతున్న సంస్కరణలు, ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలకు సంబంధించి తమ అభిప్రాయాలను, విన్నపాలను ఆయనకు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు బోధనానైపుణ్యాభివృద్ధి శిక్షణలను అందించి వారిని కూడా వృత్తిపరంగా, ఆర్థికంగా ఎదిగే అవకాశాలను కల్పించాలని, అలాగే విధినిర్వహణలో భాగంగా ఎంతో వత్తిడికి లోనౌతున్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉపాధ్యాయులకందరికి శారీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని కల్పించేవిధంగా ఏడాదికోసారి అందరికీ సంయుక్తంగా క్రీడాపోటీలను ఒక క్రీడోత్సవ రూపంలో నిర్వహించేవిధంగా రూపకల్పన చేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ రెండు విషయాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారని భాను ప్రకాష్ తెలియజేసారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు రెనీవల్ ను 8 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచుతూ శ్రీ నారాలోకేశ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ భానుప్రకాష్ ప్రత్యేకంగా ఆయనకు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఇంకా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నారాలోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలతో, ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశంలోనే ఆదర్శ విద్యావ్యవస్థగా రూపొందబోతోందని తెలియజేసారు. అలాగే భానుప్రకాశ్ మాట్లాడుతూ ఈ సమావేశానికి హాజరు కావడానికి మరియు నారాలోకేశ్ తో మాట్లాడడానికి అవకాశం కల్పించి తనకు వెన్నుతట్టి అండగా నిలిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల యం.ఎల్.సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి సవితతో ఎమ్మెల్సీ



పులివెందుల : కడప కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలలో మంత్రి సవితాతో కలిసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కడప జిల్లా స్థాయి సమీక్ష



సమావేశంలో ఇంచార్జ్ మంత్రివర్యులు సావితమ్మ తో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలిసి పాల్గొని కడప జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి మరియు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సి శ్రీధర్ మరియు అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి, పలు సూచనలు చేయడం జరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కడప జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుకుందామని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సుంకులమ్మ దేవి రథోత్సవం...



కనేకల్ : అనంతపురం జిల్లా కనేకల్ మండలం మాల్యం గ్రామంలో సుంకులమ్మ దేవి మడితేరు రథోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి.. మాల్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరేగౌడ కురువ సుధాకర్ శివ కురువ రాము కార్తీక్ కుమ్మరి చంద్ర నాగరాజు కురువన్నూరు స్వామి గిరి తిప్పారెడ్డి ఇమావలి రహంతుల్లా రవి సింహాద్రి వార్డ్ మెంబర్ కృష్ణ శివ బోయ ఓబన్న హరిజన లాలెప్ప హరిజన వన్నారు స్వామి హరిజన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ వన్నూరు స్వామి మండల నాయకులు అనంతపురం ఉపాధ్యక్షులు మారంపల్లి మారన్న గరుడచేడు రాజగోపాల్ రెడ్డి మండల కన్వీనర్ మాల్యం బ్రహ్మానందరెడ్డి ఎర్రగుంట కేశవరెడ్డి గెనిగేర నాగిరెడ్డి కలేకుర్తి జయరాం రెడ్డి హనుమాపురం తిమ్మప్ప చౌదరి గోపులాపురం కృష్ణారెడ్డి జి శర్మాస్ ఆర్కేబద్రి నారాయణ గోపులాపురం ప్రకాష్ కో ఆప్షన్ నెంబర్ శర్మాస్ వార్డ్ మెంబర్ చిక్కన్న రచ్చుమారి నాగరాజు మారంపల్లి చంద్ర కలేకుర్తిసర్పంచ్ భాస్కర్ రెడ్డి పుల్లంపల్లి పెద్దరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

# వైఎస్ఆర్సిపి జిల్లా జనరల్ సెక్రెటరీ బందలకుంట ఈశ్వర్ రెడ్డి నీ సన్మానించిన పార్టీ శ్రేణులు



వేంపల్లి.. : పులివెందుల నియోజకవర్గంలో ఇటీవల వైయస్సార్సిపి లో పదవులు పొందిన నాయకులకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బందలకుంట ఈశ్వర్ రెడ్డి నీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్దాల హామీల తో ప్రజలు మోసగించి అధికారం తెచ్చుకుందని సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోకపోవడం చాలా బాధాకరమని ఇలాంటి హామీలు వైఎస్ఆర్సిపి ఇచ్చుంటే గన కూటమి ప్రభుత్వం కొట్టుకొని పోయేదని ఎద్దేవా చేశాడు కూటమి ప్రభుత్వం చేసే మోసాలను ప్రజల్లోకి బలంగా వినిపించడానికి నా వంతు కృషి చేస్తానని ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాంబాబు సతీష్ ఉత్తమ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కోదండపాణి జవాన్ 22వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



వరంగల్ : అనునిత్యం దేశ సరిహద్దులో తమ ప్రాణాలను అడ్డుపెట్టి సార్వభౌమత్వాన్ని కాపాడుతూ ముష్కరుల దాడిలో మృతి చెందిన అమరుడు జవాన్ అమంచ కోదండపాణి 22వ వర్ధంతి సందర్భంగా అమరుడికి కాశీబుగ్గ ఏరియా బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు చిలువేరు పవన్, కాజీపేట మండలం మడికొండ గ్రామంలో సారంగపాణి స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనునిత్యం తమ ప్రాణాలను అడ్డుపెట్టి విపత్కర పరిస్థితులను కూడా లెక్కచేయకుండా సేవ చేస్తూ సైనికులు దేశ ప్రజలను కాపాడుతున్నారన్నారు. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో అత్యంత కీలకమైన కార్గిల్ సెక్టార్ ప్రాంతంలో సైనికులు కాపల కాస్తూ దేశాన్ని రక్షిస్తున్నారన్నారు. సార్వభౌమాదికారం కలిగిన ఆ ప్రాంతాన్ని శాంతి ముసుగులో ముష్కరులు చేజిక్కిం చుకున్నారని దీంతో మన జవాన్లు దాదాపు 3 నెలల పాటు విరోచితంగా పోరాడి శత్రువులను మట్టికర్పించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గుండా రవికుమార్ శ్రీనివాస్ రమణ మోహన్ రావు లడ్డు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# "పీవీకేకే ఐటీ లో "డిజిటల్ యుగంలో మల్టీమీడియా అనే అంశం పై,అవగాహన కార్యక్రమం.



అనంతపురం, : పీవీకేకే ఇంజినీరింగ్ కాలేజ్, అనంతపురం లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా "డిజిటల్ యుగంలో మల్టీమీడియా అవగాహన" అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి "మాక్ (మాక్ అనంతపురం) అనే సంస్థ ప్రతినిధి మరియు పీవీకేకే ఐటీ మాజీ విద్యార్థిని,హర్షిణి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హర్షిణి మల్టీమీడియా ప్రాధాన్యత, డిజిటల్ టెక్నాలజీ పెరుగుతున్న విధానం, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలు తదితర అంశాలపై వివరించారు.



గ్రాఫిక్స్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించడంతో పాటు, విద్యార్థులు తమ భవిష్యత్‌ను మల్టీమీడియా రంగంలో ఎలా తీర్చిదిద్దుకోవచ్చో స్పష్టంగా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ వహీదా, రాము, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు మల్టీమీడియా రంగంలోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ తెలిపారు.

# మహిళ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



పులివెందుల : ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ తరపున క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోతి పాల్గొని విద్యార్థినిలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.మారిన జీవనశైలి మరియు వివిధ రకాల ఆహారపు అలవాట్ల వలన పురుషులు మహిళలు అనే లింగ భేదం లేకుండా క్యాన్సర్ కు గురి అవుతున్నారు.కణాల పెరుగుదలలో నియంత్రణ లేకుండా పెరిగి కణుతులను ఏర్పరిచి ప్రమాదకరమైన క్యాన్సర్ గా మారుతున్నదని,శరీరంలోని ఏ అవయవంకైనా క్యాన్సర్ రావచ్చు,చర్మం,శ్వాస,జీర్ణ,జనన వ్యవస్థలలోని ఉపకళాకణాలు మరియు దేహంలోని వివిధ గ్రంధులలో కూడా క్యాన్సర్ రావచ్చు. క్యాన్సర్ ను కార్సినోమా,సార్కోమా, లుకేమియా,లింఫోమా రకాలుగా విభజించవచ్చు.గర్భాశయము క్యాన్సర్ ను వ్యాక్సిన్ వేయించుకోవడం వలన నియంత్రించవచ్చు అని తెలియజేశారు.రొమ్ము క్యాన్సర్ ను ఎలా గుర్తించవచ్చు అని అవగాహన కల్పించారు. ఏ అవయవములకు క్యాన్సర్ రావచ్చు వాటి లక్షణాలను సోదాహరణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్.బి.శ్రీనివాసులు డాక్టర్ సి. బాల నారాయణ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు. శ్రీనిత,ఎన్ శ్రీనివాసులు రెడ్డి మరియు డాక్టర్ కె.విజయలక్ష్మి ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి.. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్.



ధర్మవరం : స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వెబ్సైటు నందు జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు బీసీ ఈ బీసీ వారికి 21 -60 సంవత్సరాల మధ్య ఉండాలి అని తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు చెందిన వారు అయి ఉండాలని జనరిక్ మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి బి ఫార్మసీ, డి ఫార్మసీ చేసిన వారు అర్హులని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రము, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్ మొదలగు డాక్యుమెంట్స్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆశ్రమ వాసులకు అన్నదానం



లింగాల : పులివెందుల నియోజకవర్గం లింగాల పంచాయతీ పరిధిలోని దీనబంధు ట్రస్ట్( మానసిక వికలాంగుల ఆశ్రమం)లో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల వాసవి క్లబ్ సభ్యులు మిట్టా రామ్మోహన్ రావు మిట్టా లక్ష్మీదేవి దంపతుల కుమార్తె పూజిత వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి, రామ్మోహన్ రావు లు మాట్లాడుతూ తమ కుమార్తె వర్ధంతి రోజున దీనబంధు ఆశ్రమంలో సామాజిక కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం, ప్రెసిడెంట్ రొట్టెల వినోద్ కుమార్, కార్యదర్శి మిట్ట మహేశ్వర గుప్తా, కోశాధికారి హరికిషన్, లోకేష్, లక్ష్మీ, శిరీష, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంజన్న ఆలయంలో నిత్యాన్న పథకానికి విరాళం



చక్రాయపేట : చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము గండి క్షేత్రము వైఎస్ఆర్ కడప జిల్లా దేవస్థానము నందు ప్రతిరోజు జరుగు శ్రీ స్వామివారి నిత్య అన్నదానమునకు గురువయ్య తోట, ప్రొద్దుటూరు, కడప జిల్లా, వాస్తవ్యులు ద్వా అర్యల, వెంకటరెడ్డి వీరి ధర్మపత్ని, ఆదిలక్ష్మమ్మ, వారి కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన పథకమునకు 50,116/రూపాయలు విరాళము ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, మరియు మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి వారికి స్వామివారి దర్శనము చేయించి కండువా వేసి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ జగన్ ను ముఖ్యమంత్రిని చేసుకుందాం

## - కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు

## - వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం



వేంపల్లె : వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్న 47 మంది క్రియాశీలక సభ్యులతో మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవులు అలంకరించిన వారందరూ పార్టీ కోసం సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. పదవులు అనేటివి చిన్నవి పెద్దవి అని తేడా లేకుండా కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యనిర్వాహణ సభ్యులు కటిక చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు కృష్ణయ్య, రాజ్ కుమార్, దర్బార్ వల్లి, శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శులు గణేష్, నిస్సార్ భాష, కమతం రాజా, హబి ఉల్లా , చంద్ర ఓబుల్ రెడ్డి , మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో రథసప్తమి వేడుకలు...




వేంపల్లి :రథసప్తమి పురస్కరించుకుని వేంపల్లెలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి ఉదయాన్నే ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో అభిషేకం,నక్షత్ర హారతి,కుంభ హారతి,మహా మంగళ హారతి, నివేదన, కుంకుమార్చన,తదితర విశేష పూజలు నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.అనంతరం వేదం మంత్రోచ్చరణతో విశేష ఆరాధన,ఉంజల్ సేవ నిర్వహించారు.అలాగే వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాళమేలాల మధ్య అంగరంగ వైభవంగా స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి వచ్చిన వేద పండితులు శ్రీనివాస్ రాఘవన్, సత్యనారాయ ణచార్యులు, పాలకమండలి, మాజీ చైర్మన్లు, సభ్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భృణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

## సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానమే




వేంపల్లె: : భృణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్వాతి సాయి పేర్కొన్నారు. గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ సమానత్వం, బాల్య వివాహాలు అరికట్టడం, ఫోక్సో చట్టం, మహిళల చట్టం తదితర అంశాలకు సంబంధించిన బేటి బాచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సిలో డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరు సమానమే అని భావించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అలాగే భ్రుణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే గుర్తింపు రద్దుతో పాటు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తారన్నారు. అంతేకాకుండా ఫుడ్ ఫోర్టిఫికేషన్, ఎనీమియా ముఖ్త్ భారత్, విటమిన్ ఏ లోపంపై డాక్టర్ స్వాతిసాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దీన్, హెచ్ఇ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన

## పిహెచ్సి వైద్యురాలు స్వాతిసాయి



వేంపల్లె: :క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 4 ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, క్యాన్సర్ బారిన పడ కూడదంటే ప్రజలంతా ఈవ్యాధిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి కారకాలు, నివారణ గుర్తించే విధానం, చికిత్స వంటి అంశాలపై అవగాహన పెంపొం దించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు, సిహెచ్ఓలు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# సేవా హస్తాన్ని దాటిన వేంపల్లి మానవత సంస్థ



వేంపల్లి, : మానవత సంస్థ మరొకసారి తన సేవా హస్తాన్ని దాటుకుంది. వేంపల్లి రెడ్డయ్య కాలనీలో నివసిస్తున్న ఎం. విజయకుమార్ సోదరి ఎం. సరోజమ్మ గారు గత రాత్రి అనారోగ్యంతో మర ణించారు. వారి అంతిమ సం స్కారాలను నిర్వహిం చేందుకు కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మానవత కుటుంబ సభ్యులకు తెలియగానే, సంస్థ సత్వర స్పందన చూపి ఆర్థిక సహాయాన్ని అందించింది. మానవత సంస్థ రూ.5000 ఆర్థిక సహాయం అందించగా, అడ్వైజరీ బోర్డ్ సభ్యులు ఫారెస్టర్ మధు గారు రూ.1000రెడ్డయ్య కాలనీకి చెందిన సిద్ధులు ఈశ్వర్ రూ.500లి రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా, శాంతిరథం కూడా ఏర్పాటు చేయడం ద్వారా మృతదేహం గౌరవంగా అంతిమ యాత్రకు పంపించే బాధ్యతను తీసుకున్నది.ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి గారు, కోచైర్మన్ కావలి కృష్ణ తేజ, కన్వీనర్ బుజ్జ రంగారెడ్డి, రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ, అలాగే లి అడ్వైజరీ బోర్డ్ సభ్యులు ఫారెస్టర్ మధు, డాక్టర్ రాజారాం, డాక్టర్ యోగేశ్వర బాబు, సిద్ధులు ఈశ్వర్, పోతిరెడ్డి గోపి మరియు మానవత అధ్యక్షులు పోతిరెడ్డి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానవత చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి గారు మాట్లాడుతూ, "సేవా భావనతో మానవత సంస్థ ఎల్లప్పుడూ అవసరమైన వారికి అండగా ఉంటుంది. ఎవరైనా ఇలాంటి కష్ట పరిస్థితుల్లో ఉంటే, మేము వారికి అండగా నిలుస్తాం" అని పేర్కొన్నారు. సమాజంలో మానవత సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు మరింత ప్రాచుర్యం పొందాలని, మరికొంతమంది ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలని మానవతా కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# కనీస వసతులు లేని

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని రద్దు చేయాలి

## విద్యార్థి సంఘాల డిమాండ్..



కడప : జిల్లాలోని మైదుకూరు పట్టణం నందు ఉన్న ప్రగతి జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రగతి జూనియర్ కళాశాలలో కనీస వసతులు లెక్క విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుంటే ఇంటర్మీడియట్ అధికారులు ఏ విధంగా పరీక్ష కేంద్రంగా నిర్వహిస్తారని వారు ప్రశ్నించారు. ప్రగతి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య కి అఖిల భారత విద్యార్థి బ్లాక్ ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడులు మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలోని మైదుకూరు పట్టణంలో ఉన్న ప్రగతి జూనియర్ కళాశాల ను పరీక్ష కేంద్రం గా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రగతి జూనియర్ కళాశాల ఒక కమర్షియల్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నారని విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు లేకుండా కళాశాల నిర్వహిస్తుంటే ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోగా ఆ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏ విధంగా నిర్వహిస్తారని వారు ప్రశ్నించారు. కళాశాల చుట్టూ షాపులు, బ్యాంకు మరియు ఇతర షాపులు ఉన్నాయని అటువంటి కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏ విధంగా నిర్వహిస్తారని ఓ ఆవేదన వ్యక్తం చేశారు. పార్కింగ్ స్థలం కానీ, విద్యార్థులకు కనీస వసతులు మరుగుదొడ్లు వంటి లేని కళాశాలకు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వారు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు మైదుకూరులోని ప్రగతి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను త్రీవతరం చేస్తామని హెచ్చరించారు..

# మత్స్యకారుల జిల్లా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి.

మత్స్యకారుల అభివృద్ధికి రూ. 5వేల కోట్లు కేటాయించాలి.

ఫిబ్రవరి 6న జిల్లా సదస్సును జయప్రదం చేయండి.

టిఎంకెఎంకెఎస్ జిల్లా సదస్సు పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సహాయ కార్యదర్శి మోరే కుమార్.



పరకాల : తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో పరకాల చేపల మార్కెట్ లో మత్స్యకారుల జిల్లా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి మోరే కుమార్ మాట్లాడుతూ మత్స్య కారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. గత పది సంవత్సరాల నుండి అమలు చేస్తున్న ఉచిత చేప / రొయ్య పిల్లలు పంపిణీ నీ టెండర్ల పద్ధతిలో కాకుండా నేరుగా మత్స్య సొసైటి బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేయాలన్నారు. పరకాల పట్టణంలో ప్రస్తుతం చేపలు అమ్ముకుంతున్న చోటనే చేపల మార్కెట్ చేపట్టాలని డిమాండ్ చేసారు. చెరువులు కుంటలను కబ్జాలు, కాలుష్యం నుండి రక్షించాలి, శాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు ఎర్పాటు చేసి, భూకబ్జాదారుల నుండి రక్షించాలి. ప్రకృతి వైపరీత్యాలతో చనిపోయిన చేపలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి. మత్స్యకారుల సంక్షేమం-అభివృద్ధికై ప్రతీ మత్స్య సోసైటికి 10 లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. 50 సం,,రాల నిండిన మత్స్యకారులకు 5 వేల రూపాయలు పించను ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న మత్స్యకారుల ఎక్స్గ్రేషియాలను వెంటనే మంజూరి చేయాలనీ, తదితర మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కుమార్ డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం పరకాల మండల నాయకులు మోరే పర్శరాములు, విక్రమ్, కిరణ్, రాజు, బొజ్జం శ్యామల, బొజ్జం రజాజిత, మరి కోమల, బోయిని రజిత, గోల్కొండ స్వరూప, కుక్కల సరోజన, కుక్కల వినోద, గువ్వా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వైష్ణవి మృతికి

# కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్..



కడప : పొద్దుటూరు మైదుకూరు మధ్యన పల్లవోలు గ్రామము దగ్గర ఉన్న సిబిఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ బి టెక్ చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థిని మృతికి కారకులైన వారిపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ కడప నగరంలోని స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ముఖ్యంగా ఫీజు రియంబర్సమేంట్ రాకపోవడం వలన విద్యార్థులపై కొందరు కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. అయితే సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎందుకంటే తల్లికి వందనం పేరు మీద డబ్బులు రాకపోవడం, ఫీజు రియంబర్స్మెంట్ మీద ఈరోజు రేపు అని చెప్పి కాలయాపన చేయడం ,దీనివలన యాజమాన్యాలు కొందరు ఒత్తిడి చేయడం సరైనది కాదని తెలిపారు. సిబిఐటీ కళాశాల యాజమాన్యం ఒత్తిడి కారణమా ,ఇంకొక కారణమా అనే విషయాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పిల్లలు బాగుండాలని తల్లిదండ్రులు కూలి, నాలి పని చేసుకుని చదివించుకుంటున్నారన్నారు. అలాంటి పిల్లలు చనిపోవడం వల్ల తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రస్తుత పాలకులు విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఒత్తిడి చేసే కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు, నగర్ కార్యదర్శి వెంకటేష్ నాయక్, సందీప్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్పిని కలిసిన

# కాంగ్రెస్ సిటీ ప్రెసిడెంట్ అప్జల్ ఖాన్..



కడప : కడప నగరంలోని ఎస్పీ ఆఫీస్ నందు ఇటీవల కడప జిల్లా నూతన ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ను సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అప్జల్ ఖాన్ ఆధ్వర్యంలో కడప అసెంబ్లీ నగర డివిజన్ ఇన్చార్జిలుతో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా కడప ప్రజలకు మరింత మంచి సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జీలు హమీద్, అబిద్ ఆసిఫ్ ఖాన్ , కమల్ , జహూర్ , దినకర్ రెడ్డి , జబ్బార్ , అజహర్ తదితరులు పాల్గొన్నారు..

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో


# వెంకటేశ్వర స్వామి అన్నప్రసాదం..



కడప : కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని కడప నందు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా గురువారం దేవుని కడపలోని పద్మావతి కళ్యాణ మండపం నందు అన్న ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కమిషనర్ రాకేష్ చంద్రం హాజరై మాట్లాడుతూ. దేవుని కడపలోని తిరుణాల సందర్భంగా భక్తులకు అన్నపసాదాన్ని భక్తులకు అందించడం సంతోషదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సిబ్బంది మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరముల నుండి ఉమా నగరపాలక సంస్థ నుండి అన్నప్రసాద కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆ వెంకటేశ్వరని సన్నిధిలో ఇటువంటి అన్న ప్రసాద కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసులు ఈ ఈ (కుడా) సూపర్డెంట్ అన్నదానం శ్రీనివాసులు, ఆర్ ఓ కన్నయ్య మేయర్ సిసి విశ్వనాథ్ రెడ్డి, శివకుమార్. విరయ్య, రమేష్, సందీప్, కనకరాజు, రిటైర్డ్ ఫిట్టర్ సుబ్బారెడ్డి, శివ, నాగయ్య, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

## – విద్యాశాఖ మంత్రిని కలిసిన జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి



వేంపల్లె: : రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి కోరారు. ఆ మేరకు ఉండవల్లిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల గుర్తింపుని 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు, అగ్నిమాపక నిరభ్యంతర సర్టిఫికెట్ గడువును కూడా పెంచాలని విన్నవించారు. అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం, లీజు డీడ్ రిజిస్ట్రేషన్, తెలుగు మీడియం అనుమతి పొందిన పాఠశాలలకు ఆంగ్ల మాధ్యమంగా మార్పు తదితర అంశాలపై మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి లోకేష్ అన్ని అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయం తుసుకోంటామని హామీ ఇచ్చారని రమణారెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గౌరవాధ్యక్షుడు ఎన్.సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# వెంకటేష్ నాయక్ కుటుంబానికి పరామర్శ



కూడేరు : కూడేరు మండలం ఉదిరిపికొండ తండాకు చెందిన వైఎస్సార్ సీపీ నేత వెంకటేష్ నాయక్ కుమారుడు ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు .విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం వెంకటేష్ నాయక్ ఇంటికి వెళ్లి వెంకటేష్ నాయక్ ను,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు నరేష్ ,రామ్మోహన్ ,నాగేంద్ర , చత్రే నాయక్ , శ్రీనివాసులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేడి శామ్యూల్ ని సన్మానించిన హిందీ

# ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి



అనంతపురం,: హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో రీజనల్ జాయింట్ డైరక్టర్ శ్యామ్యూల్ ని కడపలో వారి కార్యాలయంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి శాలువా, హారముతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను, డైరీని అందించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి మాట్లాడుతూ.. ఆర్.జె.డి. శ్యామ్యూల్ గతంలో అనంతపురం జిల్లా జిల్లా విద్యాశాఖాధికారిగా వున్నప్పుడు జిల్లా విద్యాశాఖ, హిందీ ప్రచారసభ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ స్థాయిలో నిర్వహించిన హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని గుర్తు చేశారు. హిందీ భాషాభివృద్ధి కార్యక్రమములకు సహకరించిన శ్యామ్యూల్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆర్.జె.డి. శ్యామ్యూల్ మాట్లాడుతూ దేశ అధికార భాష హిందీ ప్రచారానికి, హిందీ భాషాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమములో ఉపాధ్యాయ సత్తా నాయకులు, మాల్యాం జెడ్.పి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. ఫయాజుద్దీన్, గోళ్ళ జెడ్.పి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్. అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అర్థవంతమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలి


## –టీచ్ టూల్ జిల్లా కోఆర్డినేటర్ రాజ్ కుమార్



కూడేరు : విద్యలో వెనుకబడిన విద్యార్థులకు సైతం అర్థమయ్యే రీతిలో విద్యా బోధన ఉండాలని టీచ్ టూల్ జిల్లా కో – ఆర్డినేటర్ రాజ్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆయన కూడేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .టీచ్ టూల్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బోధిస్తున్న తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులను ఆయన పిల్లల మధ్య కూర్చొని పర్యవేక్షించారు. విద్య బోధన చేసే సమయంలో పిల్లలు శ్రద్ధగా వింటున్నారా లేదా అని గమనించాలని సూచించారు. ఎవరికైనా పాఠ్యాంశాలు అర్థం కాకపోతే ఎందుచేత అర్థం కాలేదో తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల్లో లోపం ఉంటే ఆ లోపాలను సరిదిద్దాలని తెలియజేశారు. విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోటే విద్యా బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# ఘనంగా శ్రీవీరభద్రస్వామి మహా కుంభ నివేదన





పులివెందుల : పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ చైర్మన్ గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో వీరభద్రునికి మహా కుంభ నివేదనను అర్పించారు. అంతకమునుపు శ్రీవీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బసవరాజు స్వామివారికి మహా కుంభ నివేదనను అర్పించి ఖడ్గ మంత్రాన్ని జపించారు. స్వామివారి ముందు అన్నం రాశిగా పోసి అందులో వివిధ రకాల కూరగాయలు, పంచామృతం, అప్పలను నైవేద్యంగా పెట్టి మహా మంగళ హారతులను పట్టారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**వీరభద్రుడుని దర్శించుకున్న మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ :**

శ్రీవీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమిని పురస్కరించుకొని మహా కుంభనివేదన చేపట్టారు. శాస్త్రోక్తంగా చేసిన పూజాకార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్రెడ్డి, జేసీఎస్ ఇన్చార్జి పార్నపల్లె కిషోర్, కో-ఆప్షన్ చంద్రమౌళిలు దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు రుద్రమూర్తి వారికి శాలువతో గౌరవ సత్కారం చేశారు.

# శ్రీ సుంకలమ్మ రథోత్సవం కు ముఖ్య

# అతిథిగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు...



కనేకల్ : కనేకల్ మండలం పరిధిలోని మాల్యం గ్రామంలో ఊరి చివర ఉన్న శ్రీ సుంకులమ్మ దేవి సంబరాలు సందర్భంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు .ఈ రథోత్సవ కార్యక్రమం మంగళవారం రోజున కన్నుల పండుగ జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల వారు శ్రీ సుంకులమ్మ వారి దర్శనార్థం మరియు రథోత్సవం కార్యక్రమానికి తండోపతుండలుగా ప్రజలు వచ్చారు. ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# వెలిదండ్ల పంప్ హౌస్ వద్ద నీటిని విడుదల చేసిన బీటెక్ రవి

## నీటిని విడుదల చేసిన బీటెక్ రవి



లింగాల : లింగాల మండలంలోని వెలిదండ్ల పంప్ హౌస్ల వద్ద పూజలు చేసి టెంకాయలు కొట్టి హారతులు ఇచ్చారు. అనంతరం మోటర్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అలాగే ఆయన మీడియాతో మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో వైయస్,జగన్ సిఎంలుగా పని చేశారు అయిన కూడా పులివెందుల ప్రజల త్రాగునీటి ఎద్దడిని తీర్చలేక పొయ్యారు అని అన్నారు. వైస్ ఫ్యామిలీ వల్ల పులివెందుల ప్రజలకు ప్రయోజనం శూన్యం, ఎంపీ అవినాష్ రెడ్డి జూదం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది జూదం ఆడేవాళ్ళను ఆడించే వాళ్ళను ప్రక్కన పెట్టుకొని జూదం గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. మేము పులివెందులలో జూదం ఆడే క్లబ్ లను కూడా మూయించడం జరిగింది. జూదంను పులివెందులలో కట్టడి చేయడం జరిగింది పులివెందులలో ఎక్కడ జూదం లేదు. డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు గారు చెప్పినట్లు పులివెందుల ఎమ్మెల్యే మీద అనర్హత వేటు పడటం ఖాయం పులివెందులకు ఉపఎన్నిక వస్తుంది. అని అన్నారు. అలాగే మా కూటమి ప్రభుత్వంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పులివెందుల నియోజకవర్గంలో అన్ని చెరువులను నీటిని నిండుకుండలా నింపుతామన్నారు.నీటి సమస్య ఉన్న చోట్ల మా ప్రభుత్వం బోర్లు వేపించి పులివెందుల ప్రజలకు నీటి సమస్య ఎక్కడ రాకుండా మా ప్రభుత్వం అన్నివిధాలా ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి, లింగాల మండలం నాయకులు, కార్యకర్తలు,ఆ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమానికి స్థల పరిశీలన.

## -కడప ఇంచార్జి మంత్రి సవితమ్మ.



కడప, : కడప పట్టణములో మే నెలలో నిర్వహించ తలపెట్టిన మహానాడు కార్యక్రమానికి సంబందించి స్థల పరిశీలన చేసిన,కడప ఇంచార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ.కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ,. ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి జిల్లా నేతలు పాల్గొన్నారు.

# అనాధలకు అండగా, జ్యోతి వృద్ధాశ్రమం .





కొత్తచెరువు : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం మల్లెం పల్లి గ్రామం నందు ఉన్నటువంటి జ్యోతి వృద్ధాశ్రమం కు ధర్మవరం మండలానికి చెందినటువంటి జి మంజునాథ్, జి వినుత, దంపతులకు పుట్టినటువంటి కుమారుడు భువన్, పుట్టుకతోనే వికలాంగుడు కావడంతో వారి కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇబ్బందికరంగా ఉండడంతో భువన్ అనే పది సంవత్సరముల బాలుని జ్యోతి వృద్ధాశ్రమకు అప్పగించిన తల్లితండ్రులు. ఈ సందర్భంగా జ్యోతి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు దావీదు,మాట్లాడుతూ వృద్ధులకు,వికలాంగులకు మతి స్థిమితం లేనివారికి అనాధలకు మా జ్యోతి వృద్ధాశ్రమం ఎల్లవేళలా తోడుంటుందని ఆయన తెలిపారు.

# వివేకానంద యోగ కేంద్ర చే, సామూహిక సూర్య నమస్కారములు.





అనంతపురం :వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా ప్రతి సంవత్సరం రథసప్తమికి సామూహిక సూర్య నమస్కారములు ఒక్క రౌండ్ కు12 ఆసనాల తో108 రౌండ్లు మంత్ర ఉచ్చరణ తో చేయుచున్నారు . ఈరోజు ఆర్ట్స్ కాలేజ్ బాస్కెట్బాల్ గ్రౌండ్ లో అనంతపూర్ పట్టణ ప్రజలు, యోగ అభిమానులు ,యోగ సాధకులు , విద్యార్థిని విద్యార్థులు సుమారు ఒక 300 మంది సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమము శ్రీ మ్ రాజా శేఖర రెడ్డి అధ్యక్షత వహించి పట్టణములో ఉచిత యోగ తరగతులను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ హాజరై యోగసాధకులను అందర్నీ అభినందించారు. రథసప్తమి యొక్క విశిష్టతను విద్యార్థులకు మరియు యోగ సాధకులకు చక్కగా వివరించి, ప్రతిరోజు సూర్య నమస్కారములు చేయటం వలన సంపూర్ణమైన ఆరోగ్యము మానసిక పరిపక్వత మానసిక ఒత్తిడి నుండి దూరము కావటానికి మరియు విద్యార్థులకు ఏకాగ్రత కోసం ఈ సూర్య నమస్కారములు బాగా ఉపయోగకరము అని వారు తమ సందేశంలో పేర్కొన్నారు . అదేవిధంగా



వివేకానంద జయంతి సందర్భంగాజరిగిన యోగాసన పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని యోగ ఆర్ట్స్ కాలేజ్, సాధకులు అందరూ సమిష్టిగా నిర్వహించటం మరియు మిగతా వివేకానంద యోగా కేంద్ర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనే సూర్య నమస్కార మహా యజ్ఞాన్ని చక్కగా నిర్వర్తించారు. ఎస్ఎస్ అసోసియేట్ ఇంజనీర్ శ్రీ ఎస్ .సుధాకర్ అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిరోజు సూర్య నమస్కారము చేయటం వలన శరీరమునకు కావలసిన విటమిన్ 'డి 'అధిక భాగంలో లభించునని తెలియజేశారు. యోగ కేంద్ర అధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి , వై ఆంజనేయులు, ఈ.న్.మారుతి ప్రసాద్,సుధాకర్ మూర్తి,పుల్లయ్య, వై,తారకరామయ్య ,గురు రాజారావు, న్.దివాకర్,కృష్ణ మరియు కృష్ణ వేణి మొదలగు కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదే విధముగా ఆర్ట్స్ కాలేజీ యోగ గురువు శ్రీ వై ఆంజనేయులు,శ్రీ మల్లికార్జున,శ్రీనివాస రెడ్డి,రమణ,రాజగోపాల్ మొదలగు వారు కార్యక్రమాన్ని నిర్వహించినారు. డి ఐ పీ ర్ ఓ శ్రీ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రయోగ పరీక్షలకు సంబంధించి, సైన్స్ జూనియర్ లెక్షరర్లకు, అవగాహన సదస్సు.




అనంతపురం, : ఫిబ్రవరి 10, 2025 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రయోగ పరీక్షలకు సంబంధించి జిల్లాలోని సైన్స్ జూనియర్ లెక్షరర్లకు మంగళవారం అనంతపురము ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల నుండి సైన్స్ జూనియర్ లెక్షరర్లు హాజరయ్యారు. 05-02-2025 నుండి జరగబోవు ఒకేషనల్ ప్రయోగ పరీక్షలపై కూడా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని ఒకేషనల్ కోర్సులు గల జూనియర్ కళాశాలల నుండి ఒకేషనల్ జూనియర్ లెక్షరర్లు హాజరయ్యారు. అన్ని ప్రయోగ పరీక్షా కేంద్రాలలో సి.సి. కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడును. విద్యార్థుల మార్కులను ఆన్లైన్ లో ఏవిధిముగా వేయవలెనో వివరించడం జరిగినది.
ప్రయోగ పరీక్షల నిర్వహించే సిబ్బంది అందరూ గుర్తింపు కార్డును తప్పకుండా ధరించాలి.ప్రశ్నాపత్రం ఆన్లైన్ లో ఉదయం 7.30 గంటల నుండి 8.30 గంటల లోపల, మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల లోపల డౌన్లోడ్ చేసుకోవాలని తెలియచేయడం జరిగినది. ప్రయోగ పరీక్షల సమయంలో ఇతరులు ఎవ్వరిని

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాల కలల బడ్జెట్.

అన్నివర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించేలా బడ్జెట్.

ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తరలేపిన కాంగ్రెస్ పార్టీ.



: జయశంకర్ భూపాలపల్లి : మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోడీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26 లో ?12 లక్షల రూపాయల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.



అనంతరం జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పి పుచ్చు కోవడానికి కొత్త నాటకానికి తెర లేపిందని కాంగ్రెస్ పార్టీ పై ధ్వజం మెత్తారు ఈదేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులు బడ్జెట్ మీద కనీస అవగాహన లేకుండా మాట్లాడి పరువు పోగొట్టుకున్నారు. ఇన్ని సంవత్సరాల పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి దేశ బడ్జెట్ రాష్ట్రాల వారీగా ఉండదు అనే సోయి లేకపోవడం బాధాకరంగా ఉంది అని దేశ ప్రజల కుటుంబాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇటలీ కుటుంబం బాగు కోసం పని చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు అధికారంలో చేయలేని పనులు ఈరోజు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుంది అనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు బిజెపి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఖజన కాలి అయ్యింది అని బయటకి వెళ్తే ప్రజలు భజన చేస్తారు అని తెలిసి ఈరోజు కొత్త వేషంతో రోడ్ల మీదకు వచ్చారు బిఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి, మళ్లీ వద్దు అనుకొని గతి లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే,ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేయి ఫ్రాక్చర్ అయింది అని,ఇక రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఎన్నుకోని బిజెపిని అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషేధర్ రెడ్డి కి నూతన జిల్లా అధ్యక్షుడు అయినా సందర్భంగా ఘనంగా బిజెపి శ్రేణులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగంధర్ ,రాష్ట్ర నాయకులు బట్టు రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ ,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య ,జిల్లా నాయకులు దొంగల రాజేందర్, సామల మధుసూదన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఊరటి మునేందర్,దాసరి తిరుపతిరెడ్డి ,కంబాల రాజన్న,మండల రఘునాథ్ రెడ్డి ,తుమ్మేటి రామ్ రెడ్డి తాటికంటి రవికుమార్, పెండ్యాల రాజు,ఎర్ర రాకేష్ రెడ్డి,కర్వేద మనోహర్ రెడ్డి, మాచనేని రవీందర్ , కొరె సుధాకర్, గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కొండాల కొమురయ్య ఘనపూర్ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు నాయకులు, శివ కృష్ణ మల్లేష్ దేవేందర్, ఆసం సురేష్, దాసారం రమేష్ సుమన్, పొన్న శ్రీనివాస్, మరియు కార్యకర్తలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివై కుల్లయ్యప్ప నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి,

అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్ కాపు భారతీ, తదితరులు..






అనంతపురం, : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డివై కుల్లయ్యప్ప నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రం దాతల నుండి నేత్రాలను సేకరించి అంధులకు కాంతిని అందించడానికి సహాయపడుతుంది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నేత్ర స్వీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవి కుమార్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.మాణిక్యరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డా. హేమలత, జిల్లా అంధత్వ నివారణ సంస్థ డా. సైదన్న, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్



కాపు భారతీ, డా. జగన్ మోహన్ (డిప్యూటీ మెడికల్ డైరెక్టర్), ఐఆర్సిఎస్ అనంతపురం వైస్ ఛైర్మన్ డా.లక్ష్మణ ప్రసాద్, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు డా.జనార్ధన్ రెడ్డి, ఆలంబన జనార్ధన్, ట్రెజరర్ మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, రెడ్ క్రాస్ ఐ ఎంట్రీ కమిటీ సభ్యులు చంద్రకాంత్ నాయుడు, డా.తిరుపతి నాయుడు, డా.భాను కిరణ్, లయన్స్ క్లబ్ ప్రతినిధి విరూపాక్ష రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధి భవాని కుమార్, బేగం మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ నేత్ర వైద్యులు డా.అక్బర్ సాహెబ్, డా. వెంకట రామిరెడ్డి, డా.బాయపు రెడ్డి, డా.సిద్ధన్న పాల్గొన్నారు. అదనంగా, ఎస్ఎస్బిఎన్ ఎన్సిసి, ఎస్వీ డిగ్రీ కాలేజ్, నర్సింగ్ కాలేజీల విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ శరవేగంగా దూసుకుపోతోందని, ఇప్పటికే మెంబర్షిప్ మరియు సిఎస్ఆర్ కార్యక్రమములలో రాష్ట్రంలోనే ముందు వున్నామన్నారు. ఇక కంటి దాన అంగీకార పత్రముల సేకరణలో కూడా మన రెడ్ క్రాస్ రాష్ట్రంలోనే ముందుండాలని, కొంతకాలం క్రితం రెడ్ క్రాస్ చేపట్టిన కంటి అవగాహన ర్యాలీలోనే తన కుటుంబం మొత్తం ఈ కంటి దాన అంగీకార పత్రములు సమర్పించామని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద యెత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధముగా ప్రస్తుతం కేవలం కార్నియా సేకరణకు పరిమితమైన ఈ రెడ్ క్రాస్ కంటి కేంద్రం అతి త్వరలోనే పూర్తి స్థాయి కంటి మార్పిడి చికిత్స చేయగలిగే కేంద్రంగా కావాలని, తద్వారా జిల్లాలో సేకరించిన కార్నియా జిల్లావారికి ఉపయోగపడుతుందని, దానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమములో రెడ్ క్రాస్ పొందిన 9001:2015 సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ చేతుల్ మీదుగా రెడ్ క్రాస్ కమిటీకి అందచేశారు. కంటి కేంద్రమునకు ఆర్థిక సహాయం అందించటమే కాకుండా నిర్వహణలో సహకరిస్తున్న ఆపిల్ ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జగన్ మోహన్ ని ప్రత్యేకముగా అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్ కాపు భారతీ, డా.లక్ష్మణ్ ప్రసాద్, డా.జగన్ మోహన్ మరియు ఇతర ప్రముఖులు నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "ఒక్కొక్కరు తమ కన్నులను దానం చేయడం ద్వారా అంధులకు వెలుగును అందించవచ్చు" అని వారు పేర్కొన్నారు. ఈ నేత్ర స్వీకరణ కేంద్రం వల్ల అనేక మంది అంధులకు కాంతిని ప్రసాదించగలమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నేత్రదానం అవగాహనను పెంపొందించేందుకు మరియు దాతల నుండి నేత్రాలను సమర్థవంతంగా సేకరించి అవసరమైనవారికి అందించేందుకు ఒక గొప్ప ముందడుగు. ఐఆర్సీఎస్ అనంతపురం జిల్లా శాఖ ప్రజలందరినీ నేత్రదానానికి ముందుకు రావాలని కోరుతోంది. నేత్రదానానికి సంబంధించిన మరింత సమాచారం కోసం కుల్లయ్యప్ప నేత్ర స్వీకరణ కేంద్రం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హాస్పిటల్ కాంపౌండ్, ఓల్డ్ టౌన్, అనంతపురం" ను సంప్రదించాలన్నారు.

# అనంత హార్టికల్చర్ కాంక్లేవ్,కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి.

-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

-జిల్లా కలెక్టర్, డాక్టర్ వినోద్ కుమార్.





అనంతపురం, : ఈనెల 5వ తేదీన జాతీయస్థాయిలో నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో ఈనెల 5వ తేదీన నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. -ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను, ఐడి కార్డులను సిద్ధం చేయాలని డిపిఓకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎవరెవరు వస్తున్నారు అనేది ముందుగానే చూసుకొని వారికి ఒక అధికారిని అటాచ్ చేయాలని, అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించాలని, ఇందుకోసం 23 మంది లైజన్ అధికారులను నియమించగా, వారికి శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికోసం భోజన ఏర్పాట్లు చక్కగా చేయాలని డిఎస్ఓను ఆదేశించారు. స్టేజిపై సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అనంతపురం తహసీల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పిపిటిని



ఫైనలైజ్ చేయాలని, స్టాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. స్టేజిపై పుష్పాలంకరణ ఆకర్షనీయంగా చేపట్టాలన్నారు. అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, అడిషినల్ ఎస్పి రమణమూర్తి, డిఎస్పి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జున, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డీఎస్డిఓ ప్రతాపరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, హార్టికల్చర్ ఎడిఏ ఫిరోజ్ ఖాన్, హార్టికల్చర్ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు.

-త్రాగునీటి సమస్యపై జిల్లాస్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ 08555-292439

-మండల, డివిజన్ స్థాయిలో, నీటి ఎద్దడి నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి.

-వేసవిలో తాగునీటి వనరులు గుర్తించాలి.

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్.



పుట్టపర్తి, : నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాలు నందు ఆర్డబ్ల్యూఎస్ మరియు డిపిఓ ఆధ్వర్యంలో నీటి ఎద్దడి నివారణ కొరకు ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ఇ ఈ మల్లికార్జున, డిపిఓ సమత సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఆరు నెలల్లో జిల్లాలో తాగునీటి సమస్యకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని ఆదేశించారు రాబోయే 6 నెలల్లో నీటి సమస్యను నివారించడానికి ప్రాథమిక నిర్వహణ పనుల నిధులను సంబంధించిన ప్రణాళికలు అమలు చేయాలని డిపిఓను ఆదేశించారుజిల్లాలో రాబోయే 6 నెలల పాటు నీటి సమస్య తలెత్తకుండా జిల్లాలోని అందరి ఎంపీడీఓలతో సమన్వయం చేసుకుని సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జడ్పీ,డిప్యూటీ సీఈఓ,ను ఆదేశించారు.32 మండలాలకు తాగునీటి సరఫరాకు పంపిన ప్రతిపాదనల నివేదికలు నాకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి మరియు మండల స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సమస్యలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి అధికారులు ఆదేశించారు పంచాయతీల వారీగా సమస్యలు మరియు నీటి కొరతకు అవకాశం ఉన్న జాబితాను గుర్తించాలి.వచ్చే వారంలో సమర్పించాల్సిన టేబుల్ వారీగా పంచాయతీల వారీగా మరియు మండలాల వారీగా తాగునీటి వనరుల ఎక్సెల్ షీట్ను సిద్ధం చేయాలి. గత సంవత్సరం ఉపయోగించిన ట్యాంకర్ జాబితాను సేకరించి, మండలాన్ని కనుగొనడానికి ట్యాంకర్లు అవసరమైన చోట ప్రస్తుత నీటి పరిస్థితిని సరిపోల్చాలిపెండింగ్ బిల్లుల అన్నియు ప్రతిపాదనలను సిద్ధం చేసి అనంతపురం జడ్పీ కార్యాలయానికి అందజేయాలని ఆర్డబ్ల్యూఎస్ఈ ఈ ఆదేశించారు. రేపు వారంలో నిర్వహించి నీటి ఎద్దడి నివారణ పై జరిగే సమావేశం నందు, సంబంధిత ఇంజనీర్లు, శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకానికి సంబంధించిన అధికారులు, నీలకంఠారెడ్డి శ్రీరామ త్రాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులు సిబిర్ , పీఏబీఆర్,ఇంజనీర్లుఅందరూ కచ్చితంగా సమావేశానికి హాజరు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్ద కోట్లసెగ్మెంట్ చిన్న కోట్ల సెగ్మెంట్, గొల్లపల్లి సెగ్మెంట్ మండలాల ఎన్ని ఉన్నాయి సమీక్షించారు. మడకశిర, హిందూపురం, కదిరి, ధర్మవరం నియోజకవర్గాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఏ ఒక్కరు త్రాగునీటికి ఇబ్బంది పడరాదన్నారు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు, డీఈవో కిష్టప్ప, డి ఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం, ఐ సి డి ఎస్ పి డి నాగమల్లేశ్వరి, డి ఆర్ డి పి పిడి నరసయ్య, జల వనరుల శాఖ రాజశేఖర్, సంబంధిత ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిబాబు ప్లాన్ ఎలా ఉందంటే..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 16 షూటింగ్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 16 షూటింగ్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి ప్రతి అప్డేట్ కూడా సినీప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా చరణ్ కెరీర్‌లో మరో బిగ్ హిట్ గా నిలవనుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ దశలోనే సినిమాపై భారీ హైప్ క్రియేట్ కాగా, రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచీ మరింత ఉత్కంఠ రేపుతోంది. బడా ప్రాజెక్టులో ఇద్దరు ఫిక్స్.. అసలు ప్లాన్ ఏంటంటే.. లేటెస్ట్ సమాచారం ప్రకారం, ఈరోజు రాత్రి %=జ%16 షూటింగ్ పనులు మరింత వేగంగా సాగనున్నాయు. బృందం నైట్ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. ఇప్పటికే కొన్ని అద్భుతమైన లొకేషన్లలో షూట్ చేశారు, ఇప్పుడు మరింత వేగంగా షూటింగ్‌ను పూర్తి చేయాలని బుచ్చిబాబు టీమ్ సంకల్పించింది. ముఖ్యంగా ఈ సినిమాలో చరణ్ కొత్త లుక్, కథన తీరుపై చాలా ఆసక్తికరమైన అంచనాలు ఉన్నాయి. దర్శకుడు బుచ్చిబాబు తన గత సినిమా ఉప్పెనతో అద్భుతమైన ఎమోషనల్ కనెక్షన్ చూపించిన విషయం తెలిసిందే. ఇక %=జ%16 కోసం మరింత గొప్ప స్క్రిప్ట్ సిద్ధం చేశాడని సమాచారం. సినిమాకు సంబంధించిన వర్క్ మొత్తం కూడా ఆగస్టు లోపు పూర్తిగా ఫినిష్ చేసి, సినిమాను దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మహేష్ 29.. వరదరాజ మన్నార్ ఏమన్నాడు..? ఈ ప్రాజెక్ట్ మీద చరణ్ కూడా చాలా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాల షూటింగ్ పూర్తవడానికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే ముందుగా ఫిక్స్ చేసిన ప్లాన్ ప్రకారం షెడ్యూల్స్ కు ఎటువంటి ఆటంకం లేకుండా షూటింగ్ జరగాలనే నిశ్చయంతో టీమ్ పని చేస్తోంది. ఇప్పటి వరకు వచ్చిన అప్డేట్స్ చూస్తుంటే, సినిమా అందరి అంచనాలను మించిపోతుందని అంటున్నారు. ఇప్పటికే మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ 3 ట్యూన్స్ ఇచ్చినట్లు సమాచారం. రెహమాన్ స్టైలిష్ మ్యూజిక్, గ్రాండ్ విజువల్స్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తాయనే నమ్మకంతో చిత్రబృందం ముందుకు వెళ్తోంది. సినిమా కథ కూడా పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సమాచారం. చరణ్ కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీ అవుతుందని, కథలో మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామా సమపాళ్లలో ఉంటాయని అంటున్నారు. - 'కండోమ్ యాడ్స్ కు జాన్వీ బెస్ట్ ఛాయిస్!' ఇది రామ్ చరణ్ కోసం ఎంతో స్పెషల్ ప్రాజెక్ట్ అనే విషయం తెలిసిందే. తర్వాత ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ అన్నీ అత్యున్నత ప్రమాణాలతో ఉంటుండటంతో అభిమానులు కూడా భారీ అంచనాలు పెంచుకున్నారు. ఈ సారి దీపావళికి బాక్సాఫీస్ దగ్గర మాస్ దుమ్మురేపే సినిమా ఇదే కానుంది. షూటింగ్ వేగంగా సాగుతోన్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని అప్డేట్స్ వెలువడే అవకాశముంది. మరి బుచ్చిబాబు టీమ్ సినిమాను అనుకున్న ప్లాన్ ప్రకారం విడుదల చేస్తుందో లేదో చూడాలి.

## ఏజ్ గ్యాప్ మ్యాటరే కాదంటున్న ప్రగ్యా



నందమూరి బాలకృష్ణ సరసన రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది ప్రగ్యా జైస్వాల్. అఖండ సినిమాతో పాటూ మొన్న సంక్రాంతికి రిలీజైన డాకు మహారాజ్ సినిమాలో కూడా ప్రగ్యా బాలయ్య సరసన జోడీగా నటించింది. నందమూరి బాలకృష్ణ సరసన రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది ప్రగ్యా జైస్వాల్. అఖండ సినిమాతో పాటూ మొన్న సంక్రాంతికి రిలీజైన డాకు మహారాజ్ సినిమాలో కూడా ప్రగ్యా బాలయ్య సరసన జోడీగా నటించింది. ఈ నేపథ్యంలో బాలయ్య, ప్రగ్యా మధ్య వయసు తేడా చాలా ఉందని, అంత ఏజ్ గ్యాప్ తో ఎలా కలిసి నటించారని విమర్శలు కూడా వచ్చాయి. ఈ విషయంలో ప్రగ్యా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో స్పందించింది. తనకు, హీరోకు మధ్య వయసు వ్యత్యాసమున్న మాట నిజమేనని, కానీ అదసలు మ్యాటరే కాదని, స్క్రీన్ మీద ఇద్దరినీ చూసినప్పుడు బాగా కనిపిస్తే చాలని తెలిపింది. పాత్రను ఎలా డిజైన్ చేశారో దాన్ని బట్టే నటీనటులను తీసుకుంటారని, ఆ పాత్రకు న్యాయం చేయగలను అనిపిస్తేనే ఆ సినిమాలో నటిస్తాను అంతే తప్ప ఏజ్ గ్యాప్ ను పట్టించుకోనని ప్రగ్యా జైస్వాల్ తెలిపింది. %ూశ్రీంశీ =ఝు - =+ు% బడా ప్రాజెక్టులో ఇద్దరు ఫిక్స్.. అసలు ప్లాన్ ఏంటంటే.. ఇక బాలయ్య గురించి మాట్లాడుతూ, ఆయనతో కలిసి నటించడం ఎంతో ఆనందాన్నిస్తుందని, ఆయన పక్కన ఉంటే పాజిటివిటీ ఉంటుందని, బాలయ్య గారి నుంచి చాలా నేర్చుకోవచ్చని ప్రగ్యా చెప్పింది. బాలయ్య అందరినీ సమానంగా చూస్తారని, అందరికీ సహకారం అందిస్తూ అందరి పట్ల ఎంతో గౌరవంగా ఉంటారని చెప్పిన ప్రగ్యా.. కెమెరా ఆన్, ఆఫ్ మధ్యలో ఈజీగా ఎలా మారొచ్చో ఆయన లాంటి లెజెండ్స్ దగ్గర చూసి నేర్చుకోవాలని, ఆయనలో ఎలాంటి ఫిల్టర్స్ ఉండవని బాలయ్యను తన పొగడ్తలతో ఆకాశానికెత్తేసింది. %ూశ్రీంశీ =ఝు% - మహేష్ 29.. వరదరాజ మన్నార్ ఏమన్నాడు..? డాకు మహారాజ్ గురించి చెప్తూ ఆ సినిమా తన పుట్టినరోజైన జనవరి 12న రిలీజైందని తెలిపింది. తన బర్త్ డే రోజున రిలీజవడమే స్పెషల్ అనుకుంటే ఆ సినిమా బ్లాక్ బస్టర్ అవడం మరో స్పెషల్ అని, బాలయ్య గారితో కలిసి ఆ విజయాన్ని అందుకోవడం ఇంకా స్పెషల్ అని ప్రగ్యా తెలిపింది. ఈ ఇయర్ తనకు మంచి ఆరంభాన్ని ఇచ్చిందని, సినిమాలో కావేరి పాత్రపై అందరూ ప్రేమను కురిపిస్తున్నారని ప్రగ్యా తెలిపింది. డాకు మహారాజ్ చూశాక అందరూ తనని డాకు మహారాణి అంటున్నారని, సినిమాలో గర్భవతిగా నటించడం చాలా కొత్తగా అనిపించిందని, కడుపులోని బిడ్డ కోసం కావేరి చేసిన పోరాటాన్ని అందరూ అభినందిస్తున్నారని ప్రగ్యా ఆనందం వ్యక్తం చేసింది. బాబీ కొల్లి దర్శకత్వంలో వచ్చిన డాకు మహారాజ్ రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను అందుకుని మంచి హిట్ గా నిలిచింది.

## రణబీర్ 'రామాయణం'లో శోభన కీలక పాత్ర!



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పద్మ పురస్కారాల్లో ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు నటి, నర్తకి శోభన. రెండున్నర దశాబ్దాల కెరీర్ లో ఐదు భాషల్లో శోభన దాదాపు 200 పైగా చిత్రాల్లో నటించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పద్మ పురస్కారాల్లో ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు నటి, నర్తకి శోభన. రెండున్నర దశాబ్దాల కెరీర్ లో ఐదు భాషల్లో శోభన దాదాపు 200 పైగా చిత్రాల్లో నటించారు. కళ్లతోనే కోటిభావాలు పలికించగల అభినయనేత్రి మలయాళ చిత్రం మణిచిత్రతళు (1993), ఆంగ్ల చిత్రం మిత్ర- మై ఫ్రెండ్ ... లలో తన నటనకు ఉత్తమ నటిగా రెండు జాతీయ చలనచిత్ర అవార్డులను గెలుచుకున్నారు. జాతీయ పురస్కారాలతో పాటు, కెరీర్ లో ఎన్నో పురస్కారాలను సొంతం చేసుకున్నారు. - మహేష్ 29.. వరదరాజ మన్నార్ ఏమన్నాడు..? 2025 పద్మ పురస్కారాల్లో పద్మభూషణ్ గుర్తింపు తర్వాత రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లో వెటరన్ నటి శోభన కీలక పాత్రకు ఎంపికైనట్టు కథనాలొస్తున్నాయి. నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న భారీ బడ్జెట్ చిత్రంలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. సన్నీడియోల్ ఆంజనేయుడి పాత్రలో నటిస్తుండగా, బాబి డియోల్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారని కథనాలొచ్చాయి. 'కండోమ్ యాడ్స్ కు జాన్వీ బెస్ట్ ఛాయిస్!' పాన్ ఇండియా కేటగిరీలో విడుదల కానున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో ఫేమ్ యష్ రావణుడి పాత్రను పోషిస్తున్నారు. శోభన రావణుడి తల్లి కైకాశి పాత్రను పోషించనుందని, తన కెరీర్ లో మరపురాని పాత్రల్లో ఒకటిగా నిలుస్తుందని కథనాలొస్తున్నాయి. ఇటీవల పాన్ ఇండియన్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 లో శోభన అతిథి పాత్రలో కనిపించారు. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ అవకాశాల్ని శోభన అందుకుంటున్నారు. ప్రస్తుతం రామాయణం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. రణబీర్ కపూర్ అభిమానులు ఘనమైన రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ కూడా ప్రధాన భూమికను పోషిస్తాయని కూడా తెలుస్తోంది. దీనికోసం నితీష్ బృందం అత్యంత భారీ బడ్జెట్‌ని కేటాయించింది.

## లక్కీ హీరోయిన్‌ని సైడ్ చేసి..
# సైలెంట్ గా ఎంట్రీ ఇచ్చిన సంయుక్తా మీనన్..



నందమూరి బాలకృష్ణ వరుస విజయాలతో ఫుల్ స్వింగ్ లో ఉన్నారు. తాజాగా సంక్రాంతి పండుగకు 'డాకు మహారాజ్'తో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్నారు.ప్రస్తుతం మూవీ టీం ఇంత డాకు మహారాజ్ సక్సెస్‌ని సెలబ్రేట్ చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తూ మూవీ సక్సెస్ మీట్‌ని నిర్వహిస్తుంది. త్వరలో బాలయ్య భారీ అంచనాలు మధ్య తెరకెక్కుతున్న 'అఖండ 2'తో షూటింగ్ లో పాల్గొనున్నారు. కాగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆ ప్రస్తుతం ఆ వార్త నెట్టింట్లో తెగ వైరలవుతోంది. ఇంతకీ ఆ మూవీ అప్డేట్ ఏంటో ఓ లూక్కేయండి. నట సింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబో హాట్రిక్ విజయాన్ని అందుకుంది. వీరి కాంబోలో తెరకెక్కిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీని క్రియేట్ చేశాయి. తాజాగా వీరి కాంబోలో తన మరో సినిమా తెరకెక్కబోతుంది. అదే.. 'అఖండ 2-తాండవం'. అఖండ సినిమాకు సిక్వెల్ గా ఈ మూవీ రాబోతుంది. ఈ మూవీ కూడా బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటించబోతున్నారు. దీంతో 'అఖండ 2' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. "%ఞుఎబ మీుష్ఠుతీఞుయ ూు%: ఓటీటీలోకి డాకు మహారాజ్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే..?" నందమూరి బాలయ్య- బోయపాటి శ్రీను కాంబోలో వచ్చిన 'అఖండ' ఎలాంటి విజయం అందుకుందో ప్రత్యేకంగా చెప్పవల్సిన అవసరం లేదు. ఈ మూవీ ఎన్నో రికార్డులను బ్రేక్ చేసి నయా రికార్డులను క్రియేట్ చేసింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్ గా 'అఖండ 2' ప్రకటించారు. ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట , గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు కూడా థమన్ సంగీతం సమకూర్చారు. ఈ సినిమా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అఖండ 2' సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమా తెలుగులోనే కాకుండా హిందీ, తమిళం కూడా విడుదల కానున్నది. ఈ క్రమంలోనే తాజాగా ఈ మూవీ షూటింగ్ ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో సినిమా షూటింగ్ జరిగింది. అఖండ 2 లోని కొన్ని ముఖ్యమైన ఎపిసోడ్లను ప్రయాగ్‌రాజ్ షూటింగ్ చేస్తున్నారు. ఇదిలాఉంటే.. తాజాగా ఈ సినిమాలో నటించనున్న మరో హీరోయిన్ పేరును వెల్లడించారు మూవీ మేకర్స్. నందమూరి బాలకృష్ణ సరసన అఖండ 2 మూవీలో యంగ్ బ్యూటీ సంయుక్త మేనన్ హీరోయిన్ గా నటించబోతున్నట్టు మూవీ టీం అధికారికంగా ప్రకటించింది. "డాకు మహారాజ్ బ్లాక్ బస్టర్‌తో రెమ్యునరేషన్ పెంచిన బాలయ్య.. నెక్స్ట్ మూవీకి ఎంతో తెలుసా? " ఈ మేరకు మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. "టాలెంటెడ్ నటి సంయుక్తకు 'అఖండ 2' ప్రాజెక్ట్ లోకి స్వాగతం. అఖండ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 25న గ్రాండ్ గా రిలీజ్ కానుంది" అని మేకర్స్ సెప్షల్ పోస్ట్ చేశారు. అయితే.. అఖండ 1 లో బాలీవుడ్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో అఖండ 2 లో ప్రగ్యా జైస్వాల్ ను సైడ్ చేసి.. యంగ్ బ్యూటీ సంయుక్త మీనన్ తీసుకున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు మూవీ లవర్స్. ప్రగ్యా జైస్వాల్ ఉందా? లేదా? అనేది మాత్రం మూవీ మేకర్సే ప్రకటించాలి

# కండోమ్ యాడ్స్‌కి జాన్వీ కపూర్ బెటర్'







కండోమ్ బ్రాండ్ మ్యాన్ ఫోర్స్ ఫౌండర్ చేసిన హాట్ కామెంట్స్ వైరల్ గా మారాయి. మ్యాన్ ఫోర్స్ ఫౌండర్ రాజీవ్ ఇటీవల ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొనగా తమ బ్రాండ్ కి అయితే జాన్వీ కపూర్ సరిగ్గా సరిపోతుందని తన అభిప్రాయం చెప్పడం సోషల్ మీడియాలో చర్చకి దారి తీసింది. "పుష్ప 3 ఐటెమ్ సాంగ్ కు ఆ హీరోయిన్ పర్ఫెక్ట్.. దేవిశ్రీ కామెంట్ వైరల్!" దీనితో జాన్వీ కపూర్ హాట్ నెస్ పట్ల అతని ఇచ్చిన కితాబు కూడా ఇది కావచ్చని కొందరు అభిప్రాయం పడుతున్నారు కానీ ఒక్కసారిగా అలాంటి స్టార్ బ్యూటీపై ఈ తరహా ప్రోడక్ట్ విషయంలో చేసిన కామెంట్స్ మాత్రం ఊహించని విధంగా మారాయి. కాగా ఇదే పాడ్ కాస్ట్ లో రాజీవ్ మాట్లాడుతూ తమ కండోమ్ యాడ్స్ కి ఫీమేల్ లీడ్ లో జాన్వీ కపూర్ సెట్ అయితే మేల్ వెర్షన్ లో బాలీవుడ్ స్టార్ హీరో రన్బీర్ కపూర్ సరిపోతాడు అని మరిన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దీనితో ఈ స్టేట్మెంట్ సోషల్ మీడియాలో నెటిజన్స్ మధ్య మంచి హాట్ టాపిక్ గా మారింది. ఇక ఇవి పక్కన పెడితే జాన్వీ కపూర్ ఇపుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో భారీ సినిమా తెలుగులో చేస్తుంది. ఇవి కాకుండా హిందీలో కూడా పలు సినిమాలు జాన్వీ కపూర్ చేస్తుంది.

ప్రస్తుతం సౌత్ సహా నార్త్ లో కూడా తమ గ్లామర్ షోతో మత్తెక్కించే యంగ్ హీరోయిన్స్ చాలా మందే కనిపిస్తారు. ఇలా హిందీ నుంచి టాలీవుడ్ కి పరిచయం అయ్యిన మొదటి సినిమాతోనే హిట్ కొట్టిన హాట్ బ్యూటీ ఎవరైనా ఉన్నారు అంటే అది జాన్వీ కపూర్ అనే చెప్పాలి. కాగా అలనాటి అందాల నటి శ్రీదేవి కూతురుగా హిందీలో పలు సినిమాలు చేసింది కానీ అక్కడ రాని బ్రేక్ మాత్రం మన తెలుగు సినిమాలో వచ్చింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ సరసన తన మొదటి తెలుగు సినిమా సెట్ చేసుకొని రిలీజ్ కి వచ్చి, పరిచయం అయ్యిన మొదటి సినిమా తోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయింది. కాగా జాన్వీ కపూర్ కి ఎందుకు ఇంత క్రేజ్ అంటే నటన పరంగా పక్కన పెడితే తన అందాల విందు మాత్రం అంతా ఇంతా కాదు. హాట్ నెస్ తో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ని ఫాలోవర్స్ ని ఎప్పటికప్పుడు మత్తెక్కిస్తూ జాన్వీ కపూర్ ట్రీట్ ఇస్తుంది. "అన్ని వదిలేసి అతడినే పెళ్లి చేసుకుంటా.. అక్కడే సెటిల్.. జాన్వీ కపూర్ షాకింగ్ కామెంట్" కాగా ఈ హాట్ నెస్ తోనే ఓ షాకింగ్ స్టేట్మెంట్ ఇపుడు జాన్వీ కపూర్ పై బాలీవుడ్ సినీ వర్గాల్లో ఓ రేంజ్ లో వైరల్ గా మారింది. కాగా చాలా మంది హాట్ మోడల్స్ ని ప్రముఖ కండోమ్(నిరోద్) సంస్థలు బ్రాండ్ అంబాసిడర్లుగా పెట్టుకుంటారని తెలిసిందే. అయితే ఈ తరహా అడ్వర్టైజ్మెంట్ లలో స్టార్ హీరోలు లేదా హీరోయిన్స్ కనిపించడం అనేది చాలా చాలా అరుదుగా కనిపిస్తుంది. మాజీ పోర్న్ స్టార్ సన్నీ లియోన్ పలు కండోమ్ యాడ్స్ లో నటించింది కానీ ఇపుడు తమ కండోమ్ యాడ్స్ కి మాత్రం హాట్ బ్యూటీ జాన్వీ కపూర్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుంది అన్నట్టుగా ప్రముఖ

## ఒక్క రిలీజ్ కూడా కాలేదు.. చేతిలో మరో మూడు
# సినిమాలు అయితే ఎవరికైనా సరే మొదటి సినిమా రిలీజై,



ఆ సినిమా విజయం సాధిస్తే తర్వాత వరుసపెట్టి అవకాశాలొస్తాయి కానీ ఆకాంక్ష శర్మకు మాత్రం మొదటి సినిమా ఇంకా రిలీజ్ కూడా కాకుండానే అవకాశాలు క్యూ కడుతున్నాయి. 2025 7:మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లైలా సినిమాతో ఆకాంక్ష శర్మ అనే కొత్త భామ హీరోయిన్ గా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను మొదలుపెట్టిన ఆకాంక్ష తర్వాత మ్యూజిక్ వీడియోల ద్వారా బాగా పాపులరైంది. ఆకాంక్ష హీరోయిన్ గా తెరకెక్కిన లైలా సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. / అయితే ఎవరికైనా సరే మొదటి సినిమా రిలీజై, ఆ సినిమా విజయం సాధిస్తే తర్వాత వరుసపెట్టి అవకాశాలొస్తాయి కానీ ఆకాంక్ష శర్మకు మాత్రం మొదటి సినిమా ఇంకా రిలీజ్ కూడా కాకుండానే అవకాశాలు క్యూ కడుతున్నాయి. అమ్మడి చేతిలో ఆల్రెడీ నాలుగు సినిమాలున్నాయి. ఆ నాలుగు సినిమాల్లో మొదట రిలీజయ్యేది విశ్వక్ తో చేసిన లైలానే. - మహేష్ 29.. వరదరాజ మన్నార్ ఏమన్నాడు..? లైలా ముందు రిలీజవుతుంది కాబట్టి ఆకాంక్ష డెబ్యూ మూవీ అదే అవుతుంది. లైలా రిలీజయ్యాక ఒక్కోదానికి కాస్త గ్యాప్ లోనే ఆకాంక్ష నటించిన మరో మూడు సినిమాలు రిలీజ్ కానున్నాయి. వాస్తవానికి అమ్మడు తెలుగు సినిమా ఒప్పుకోకముందో బాలీవుడ్ లో మూడు క్రేజీ ప్రాజెక్టుల్లో అవకాశాలు అందుకుని అవి ఆల్మోస్ట్ పూర్తి చేసింది. అందులో ఓ మూవీ సునీల్ శెట్టి, వివేక్ ఒబెరాయ్ నటిస్తున్న కేసరి వీర్. పీరియాడిక్ మూవీగా రూపొందుతున్న ఈ సినిమాలో ఆకాంక్షకు కీలక పాత్ర దక్కినట్టు సమాచారం. మరోవైపు మిలర్ జవేరీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తేరా యార్ హూ మై అనే సినిమాలో కూడా ఆకాంక్ష నటిస్తోంది. అమన్ ఇంద్ర కుమార్ హీరోగా నటిస్తున్న ఈ సినిమానే ఆకాంక్ష అన్నింటికంటే ముందుగా సైన్ చేసిన సినిమా. 'కండోమ్ యాడ్స్ కు జాన్వీ బెస్ట్ ఛాయిస్!' తేరా యార్ హూ మై లో ఆకాంక్ష కు ఇంప్రెస్ అయిన డైరెక్టర్ మిలప్, తన దర్శకత్వంలో రానున్న మరో సినిమాలో కూడా ఆకాంక్షకు అవకాశమిచ్చాడు. ఏదేమైనా నటించిన ఒక్క సినిమా కూడా రిలీజ్ కాకుండానే మూడు సినిమాల్లో ఛాన్సులందుకోవడమంటే అమ్మడి లక్ మామూలుగా లేదు. లైలా రిలీజ్ తర్వాత టాలీవుడ్ నుంచి కూడా మరిన్ని అవకాశాలొచ్చే వీలుంది. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన లైలా సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించాడు. లియోన్ జేమ్స్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి రీసెంట్ గా రిలీజైన ఓ సాంగ్ లో ఆకాంక్ష తన శరీర అందాలను ఓ రేంజ్ లో ఆరబోసింది. యాక్షన్ కామెడీగా రూపొందిన ఈ సినిమా ప్రతీ ఒక్కరినీ తప్పకుండా అలరిస్తుందని లైలా చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com